




# గురువాణి





❖ చిన్నప్పుడు దేనినైనా **పట్టుకుని** నిలబడాలి.

పెద్దయ్యాక దేనినైనా **తట్టుకుని** నిలబడాలి.

అంతా **ఆత్మోన్నతి** లో భాగమే.

❖ భగవాన్, మహర్షి, స్వామి, అవధూత, జ్ఞాని, సద్గురు ...

ఈ పదాలన్నీ **బిరుదులు** కాదు,

అవి పరమేశ్వరునికి **'పర్యాయపదాలు'**.

❖ ప్రారబ్ధ కర్మను **అనుభవించుటకు** జీవుడు మళ్లీ మళ్లీ జన్మిస్తూ ఉంటాడు.

జీవులను **ఉద్ధరించటానికి** దేవుడు మళ్లీ మళ్లీ అవతరిస్తూ ఉంటాడు.

ఇద్దరికీ **ముక్తి లేనట్లే**. 'కర్మ-జన్మ' అనే ఆటను ఆడుతున్నంత వరకు.

❖ నేను **దేహ భావన** లో ఉన్నప్పుడు -- నీవు ప్రభువు , నేను దాసుడను .

నేను **జీవ భావన** లో ఉన్నప్పుడు --నీవు పూర్ణాత్మవు , నేను అంశాత్మను .

నేను **ఆత్మ భావన** లో ఉన్నప్పుడు -- నీవే నేను, నేనే నీవు .

❖ '**నేను దేవుణ్ణి**' అని

బయట ఉంటే **'దోషం'**.

లోపల ఉంటే **'సత్యం'**.